## అత్తిరాల నిత్యపూజ కోన,
# శివరాత్రికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి

రాజంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.



మీడియాతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ భావన

రాజంపేట డివిజన్లోని అన్నిశివ క్షేత్రాల లో శివరాత్రి ఏర్పాటు పూర్తినట్లు రాజంపేట సబ్ కలెక్టర్ భావన తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. త్రాగునీరు, పార్కింగ్, దర్శనం ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసామన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులకు భక్తులు సహకరించాలని కోరారు. విఐపి బ్రేక్ దర్శనాలలో స్వల్ప మార్పులు, తదనుగుణంగా భక్తులు క్యూలైనలలోకి రావాలని ఎండోమెంట్ అధికారులు సూచించారు.

ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శుక్రవారం 13 ఫిబ్రవరి 2026

## చోరీ కేసులో 16 లక్షలు విలువ చేసే బంగారు స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు

రాజంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.



రాజంపేట పోలీస్ సబ్డివిజన్ పరిధిలోని సుండుపల్లె మండలం లో జరిగిన చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి 16 లక్షలు విలువచేసే బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు ఏ ఎస్ పి రామ్నాథ్ హెగ్డే తెలిపారు. టి. సుండుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో ఒక మైనర్ బాలుడు, ఒక యువకుడిని చేసినట్లు తెలిపారు.వారి వద్ద నుంచి సుమారు 16 లక్షల విలువగల 110.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 11.80 గ్రాముల వెండి వస్తువులు,9,990/నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన దొంగలను రిమాండ్కు తరలించినట్లు చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్
# స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం : మంత్రి మండపల్లి



రాయచోటి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యమని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన ఈరోజు ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(SAI) మరియు కేంద్ర ఐఏఎస్ అధికారులతో సమావేశం అయినట్లు ఆయన తెలియజేశారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జాతీయ యువజన వ్యవహారాలు యూత్ అఫైర్స్ మరియు ఎస్ ఏ ఐ జాయింట్ సెక్రెటరీ ఐఏఎస్ అధికారి వినీల్ కృష్ణ తో సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతట మరియు ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన నిధులు, ఖేలో ఇండియా పథకం కింద ప్రతి పాదనల ఆమోదం, అలాగే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు నిధుల మంజూరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు సాయి లోకేష్ పాల్గొన్నారని ఆయన తెలియజేశారు.

## రాయలసీమ ప్రాంత అభివృద్ధికి
# రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి : మంత్రి మండిపల్లి

రాయచోటి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.



రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కడప నుంచి బెంగళూరుకు రైల్వే మార్గమును ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవను వినతి పత్రంలో కోరినట్లు అందుకు రైల్వే శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే సాధ్యం అవుతుందని ఆయన తెలిపారు. మంత్రి వెంట MP పురందేశ్వరి, అన్నమయ్య జిల్లా BJP అధ్యక్షులు సాయి లోకేష్ వైష్ణవ్ తో డిల్లీలో సమావేశంఅయి బెంగళూరు-కడప రైల్వే మార్గం ఏర్పాటు చేస్తే రాయలసీమ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని, ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఈ రైల్వే మార్గాన్ని త్వరితగతిన మంజూరు చేయాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## రాష్ట్ర హైకోర్టు అదనపున్యాయమూర్తి
# బాలాజీ రాజంపేట నివాసే

రాజంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.



ప్రమాణస్వీకారం చేస్తున్న మేడపల్లి బాలాజీ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా మెడమల్లి బాలాజీ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 32 మంది న్యాయమూర్తులు విధులు నిర్వహిస్తున్నారు. కొలీజియం సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో మెడమల్లి బాలాజీతో కలిపి న్యాయమూర్తుల సంఖ్య 33కు చేరింది. మెడమల్లి బాలాజీ నేపథ్యం కడప జిల్లా రాజంపేట మండలం శేషన్నగారిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనరసమ్మ, సుబ్బయ్యనాయుడు దంపతులకు 1972 మే 29న బాలాజీ జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. తండ్రి సుబ్బయ్యనాయుడు సహకార సెంట్రల్ బ్యాంకులో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. బాలాజీ పాఠశాల విద్యను రాజంపేటలో పూర్తి చేయగా, తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాలలో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించారు. 1998 ఏప్రిల్ 9న బార్‌కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు అయ్యారు. రాజ్యాంగ సంబంధ అంశాలు, సివిల్, క్రిమినల్, సర్వీస్, కమర్షియల్ కేసుల వాదనలో ఆయనకు విశేష అనుభవం ఉంది. 2004 నుంచి 2006 వరకు అడ్వకేట్ జనరల్ కార్యాలయానికి అనుబంధంగా ఏజీపీగా సేవలు అందించారు. 2018 19 మధ్యకాలంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. అలాగే పలు ప్రతిష్ఠాత్మక సంస్థలు, బ్యాంకులకు న్యాయ సలహాదారుగా కూడా సేవలందించారు. బాలాజీ హైకోర్టు అదనపు నైతిక నియామకం కావడం పట్ల ఆయన స్వగ్రామం శేషన్నగారి పల్లె ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# హాస్టల్లో బాలికలు చదువు తనిఖీ చేసిన కలెక్టర్



పుంగనూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉండి చదువుకుంటున్న విద్యార్థినుల పుస్తక పఠనాన్ని మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. ఆరవ తరగతి బాలికను గణిత శాస్త్రం లోని సమస్యను పరిష్కరించాలని సూచించగా, ఆ బాలిక సమస్యను పూర్తిగా పరిష్కరించడాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులకు కంటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వసతి గృహంలో చదువుకుంటున్న బాలికల చదువుకునే సామర్థ్యం పై దృష్టి పెట్టాలని, ఇంగ్లీష్ నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచాలని సైన్స్ మరియు గణిత శాస్త్రం పై దృష్టి సారించాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ముఖ్యంగా బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాత్‌రూములు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థినుల ఆరోగ్యానికి, విద్యాభ్యాసానికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. వసతి గృహంలో అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థినులు ఎటువంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా తరచుగా ఏఎన్ఎంలు కంటి పరీక్షలు మరియు ఇతర పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

# పశువుల నీటి తొట్ల బిల్లుల మంజూరులో జాప్యం

- గత ఏడాదిగా బిల్లుల కోసం రైతుల ఎదురుచూపు

కలికిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో పశువుల దాహం తీర్చేందుకు నిర్మించిన పశువుల నీటి తొట్ల బిల్లులను ప్రభుత్వం గత ఏడాదిగా మంజూరు చేయకపోవడంతో రైతులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 2025-26 ఏప్రిల్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పశువుల నీటితొట్లు నిర్మించారు. ఈతొట్టి నిర్మాణ పనులను వ్యవసాయాధికారులు ఉపాధి హామీ పథకం ఏపీఓ, ఉపాధి సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి. ఆ తొట్లు పశువుల దాహార్తి తీరుస్తూ సత్ఫలితాలిస్తున్నాయి. పంచాయతీలలో మినీ గోకుల్ షెడ్ల నిర్మాణ పనులు గత ఏడాది ఏప్రిల్ నెలలో చేయడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం నీటితొట్ల బిల్లుల మంజూరులో జాప్యం చేస్తోంది. ఒక సంవత్సరం పూర్తయినా ఇంత వరకు బిల్లులు మంజూరు కాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. తొట్టి పనులు వేగవంతం చేయాలని అధికారులు చెప్పడంతో అప్పులు చేసి మరీ తొట్టి నిర్మాణ పనులు పూర్తిచేయడం జరిగింది. బిల్లులు మంజూరుకు ఉపాధి హామీ అధికారులను అడిగితే ఈ ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉందని సమాధానం ఇస్తున్నారు. పలు మార్లు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. ఇకనైనా రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి పశువుల నీటి తొట్ల నిర్మాణ బిల్లులు, మినీ గోకుల్ షెడ్ల బిల్లులు ప్రభుత్వం మంజూరు చేయాలని రైతులు, ప్రజా ప్రతినిధులు అధికారులను కోరుతున్నారు.

## భర్త గొంతు కోసిన భార్య

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.



మద్యం తాగి ఇంటికి వచ్చాడనే కోపంతో ఓ భార్య తన భర్తపై కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం మదనపల్లిలో చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం, వలసపల్లి గ్రామ పంచాయతీ నాయుని వారిపల్లికి చెందినమల్లూరి సుబ్రహ్మణ్యం రెడ్డి (43), భార్య శ్యామల లు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం ఉదయం సుబ్రహ్మణ్యం రెడ్డి మద్యం తాగి ఇంటికి వచ్చి భోజనం సరిగ్గా లేదని భార్యను మందలించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ సమయం లో శ్యామల, ఇంట్లో ఉన్న కొడవలిని తీసుకుని సుబ్రహ్మణ్యం రెడ్డి మెడ పై బలంగా నరికింది. తీవ్ర రక్తస్రావమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితుడిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనం ద్వారా మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రొద్దుటూరు నుండి శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ప్రొద్దుటూరు డిపో మేనేజర్ వెంకట గంగాధర్ వెల్లడి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఈనెల 15న మహా శివరాత్రి సందర్భంగా ప్రొద్దుటూరు నుండి చుట్టుపక్కల ప్రాంతాలలోని సేవ క్షేత్రాలకు భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ సదవకాశాన్ని ఈనెల 13వ తేది నుండి సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు డిపో మేనేజర్ వెంకట గంగాధర్ భక్తులకు తెలిపారు. గురువారం డిపో కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు ప్రొద్దుటూరు నుండి కన్యతీర్థంకు గతంలో ఆరు ప్రత్యేక బస్సులు ఉండగా ఈ సంవత్సరం 8 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచామన్నారు. అలాగే అల్లాడుపల్లెకు గతంలో 10 బస్సులను కేటాయించగా ఈ సంవత్సరం 12 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు అలాగే పొలతలకు కడప పాత బస్టాండ్ నుండి 20 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు అలాగే సంగమేశ్వరం కు వీరపనాయుని పల్లె నుండి రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అలాగే శ్రీశైలం కు ప్రతిరోజు ఈనెల 13 నుండి 16 వరకు ఉదయం 5 గంటలకు, 8 గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రొద్దుటూరు డిపో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలను దర్శించి శివుని కృప ను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక బస్సులలో కూడా స్త్రీ శక్తి పథకం అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని కావున భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులో కానిస్టేబుల్ కు జైలు శిక్ష, జరిమాణ

దువ్వూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు పోలీస్ స్టేషన్ నందు అక్టోబర్ 24.2018లో జరిగిన ఎస్సీ, ఎస్టీ కేసులో కానిస్టేబుల్ కు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 2018లో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ను కులం పేరుతో దూషించి కాలుతో తన్నిన కానిస్టేబుల్ కు ఈ జైలు శిక్షను కడప ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి దీనబాబు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కానిస్టేబుల్ గా పని చేస్తున్న నరేంద్ర అప్పట్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మారుతీరావు ను రాత్రి వచ్చి తనకు మూడు రోజుల నుండి డ్యూటీలు వేస్తున్నావు అని హెడ్ కానిస్టేబుల్ తో గొడవ పడి కులం పేరుతో దూశించాడు. అప్పట్లో ఏఎస్ఐ నాగన్న కేసు నమోదు చేయగా మైదుకూరు డిఎస్పి శ్రీనివాసులు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేశారు. వాదోప వాదనలు ముగిసిన తర్వాత గురువారం తీర్పును వెలువరించారు. ఈ తీర్పులో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం 5 సంవత్సరాలు జైలు శిక్ష, 355 సెక్షన్ ప్రకారం 2సంవత్సరాలు, 323 సెక్షన్ ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష అలాగే వెయ్యి రూపాయలు జరిమానాను విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ టీం ను అలాగే కోర్ట్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాధ్ అభినందించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు 50 ప్రత్యేక బస్సులు

పీలేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

మహాశిరాత్రి ఉత్సవాలకు పీలేరు డిపో నుంచి 50 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డీఎం ఎస్.ఎం.డి. రోషన్ అన్నారు. గురువారం స్థానిక డిపో కార్యాలయంలో ఆయన యూనియన్ నాయకులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు తలకోనకు 25, బసన్నగారిపల్లె తలకోనకు 3 సర్వీసులు. భాకరాపేట తలకోనకు 4. బోడేవాండ్లపల్లె తలకోనకు 3, తలకోన నుంచి తిరుపతి, కోడూరు మీదుగా రాజంపేటకు 5 బస్సు సర్వీసులు నడుపనున్నట్లు తెలిపారు. అలాగే 16న కలకడ ఝరి ఉత్సవాలకు 10 బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ ధనుంజయలు, గ్యారేజ్ ఎంఎఫ్ హరినాథరెడ్డి, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి.

మైదుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 10 కేంద్ర కార్మిక సంఘా లు మరియు స్వతంత్ర కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక పెద్దమ్మ దేవాలయం దగ్గర నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరము ర్యాలీని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి శ్రీరాములు,ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చెన్నమ్మ, రిజ్వాన, రమణమ్మ మరియు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పివి రమణమ్మ, మున్ని, మంజుల తదితరులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను విభజించి వాటిలో 28 చట్టాలకు తిలోదకాలు ఇచ్చి కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధం అయ్యాయని ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి చెబుతున్నారని అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని స్కీం వర్కర్లకు అందరికీ కనీస వేతనం 28 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాడ్యుటీ పిఎఫ్ కల్పించాలని ప్రభుత్వ సెలవులు సాధారణ సెలవులు మంజూరు చేయాలని ప్రసూతి సెలవులతోపాటు సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలని ఈ డిమాండ్ ను వెంటనే పరిష్కరించాలని లేని సమక్షంలో కార్మిక వర్గం కన్నెర్ర చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెబుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఆశా కార్మికులు మిడ్డే మిల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

అధికారులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశం



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నెల 14, 15 తేదీల్లో ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం ఎస్పీ పొలతల క్షేత్రాన్ని దర్శించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని ఎక్కడికక్కడ పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. తాగునీరు, బాత్‌రూంలు తదితర వసతులు కల్పించాలన్నారు. మల్లేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఛైర్మన్ రాజారెడ్డి, ఈవో కృష్ణానాయక్, సీఐ చల్లని దొర, ఎస్సై తులసీ నాగప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యంపై అవగాహన

రామసముద్రం పిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకురపల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పశువుల ఆరోగ్యంపై వెటర్నరీ డాక్టర్ పావని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిబ్రవరి, మార్చి నెలల్లో సక్రమించే వ్యాధులు గురించి పశువుల యజమానులు పశువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా పశువులలో పురుగులు వల్ల ఎదురయ్యే సమస్యలు తక్కువ పాలఉత్పాదన, గర్భధారణ లేకపోవడం, గర్భస్రా వం జరగడం, శరీరంలో తక్కువ రక్తం తక్కువగా ఉండటం, పునరుత్పత్తి బలహీనంగా ఉండటం ఇంకా పురుగుల సంబందించిన ఇతర సమస్యలు. పశువుల శరీరంలో పురుగులున్న లక్షనాలను గుర్తించాలని, పశువులు దుర్బలంగా మరియు బలహీన మైన శరీరం, కళ్లనుండి నీరు కారడం శారీరక వృద్ధిలో అంతరాయం, అనారోగ్యపు చర్మం జుట్టు రాలడం జరుగుతుందని, పశువులకు హాని కలగకుండా మట్టి లేని గడ్డిని పశువులకు తినిపించాలని, స్వచ్ఛమైన నీటిని తాగించాలి, మూడు నెలలకు ఒకసారి క్రిమినాశకాలని త్రాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, మైనార్టీ నాయకులు సర్దార్ బాషా, దామోదర్ రెడ్డి, బాబు,భాను, దత్తు త్రేయ, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

ముద్దనూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై చులకన భావంతో వారి హక్కులను కాల రాస్తున్నారని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయ భవనం యందు నిరసన వ్యక్తం చేసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తాసిల్దార్ అలీ ఖాన్ కు వినతి పత్రం అందజేసినట్ల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక గోడు వినకుండా వారి హక్కులను హరిస్తున్నది అని సమ్మె చేసుకునే హక్కు,సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు అందరికీ ఉన్నదని అన్నారు.రాజ్యాంగ హక్కులను హరించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు అని.సుప్రీం కోర్టు తీర్పు చెప్పినట్టు సమాన పనికి సమాన వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పిన ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రం విధానాలకు మద్దతు ఇస్తున్నదని కార్మిక హక్కులను తాకట్టు పెడుతున్నాదని అన్నారు. అందులో భాగంగానే మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానాలు వి బి జి రామ్ జి పథకాన్ని తెచ్చి గ్రామీణ కూలీలకు అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి ప్రైవేటుపరం చేసే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యాయం చేసే విధానాన్ని రద్దు చేసుకోవాలని లేకుంటే రాబోవు రోజులలో కార్మికుల సత్తా చాటే పరిస్థితి వస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పద్మావతి, జ్యోతి, వరలక్ష్మి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెలో చేతులు కలిపిన ఉద్యోగ, కార్మిక సంఘాలు

రాజంపేట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా నుంచి పాత బస్టాండ్ వరకు ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ నాలుగు రోడ్ల సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ. సికిందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ల అమలు ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత దెబ్బతింటాయని, తమ హక్కుల కోసం ప్రశ్నించే అవకాశమే లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక–ఉద్యోగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కష్టజీవుల ప్రయోజనాలను పణంగా పెడుతోందని ఆరోపించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి కార్మిక చట్టాలను రద్దు చేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సరోజినమ్మ, నాగేశ్వరరావు, నరసింహులు, మున్నా, సాయికిరణ్, రమణ, పరమంగారి, సుబ్రహ్మణ్యం, సాయి, అజయ్, మల్లికార్జున, బాజు, హరి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీఐటీయూ నాయకులు ఈశ్వరమ్మ, విజయమ్మ, శివరంజని, లక్ష్మీదేవి, బి.వి.రమణ, ప్రసాద్, ఎన్‌జీఓస్ గురవయ్య, కుమార్ స్వామి, వీరో పెంచలయ్య, వరదయ్య, నరసింహులు పాల్గొన్నారు. అలాగే రాజంపేట ఎల్ఐసి కార్యాలయం వద్ద బ్రాంచి సెక్రెటరీ జి.చంద్రమోహన్ రెడ్డి, అధ్యక్షుడు సుభాచంద్ర, సంయుక్త కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, ఉపాధ్యక్షుడు గంగాధర్ కోశాధికారి రాఘవేంద్ర, కార్యనిర్వాహక సభ్యులు బాషా, రాంప్రసాద్, ఖాదర్ బాషా లక్ష్మీనారాయణ, భాస్కర్ ఉద్యోగుల సిబ్బంది, ఏజంట్ మిత్రులు ఈ సమ్మె లో పాల్గొన్నారు.




## మట్కా బీటెర్ అరెస్టు...

ముద్దనూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:

మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మట్కా జూదం ఆడుతున్న వ్యక్తిని ముందస్తు రాబడిన సమాచారం మేరకు గురువారం నాడు సీఐ నగేష్ బాబు తోటి సిబ్బందితో దాడి చేసి సత్తార్ అను వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 6,150 నగదు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సీఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## బద్వేలు సిఐగా రామక్రిష్ణ

బద్వేలు, ఫిబ్రవరి12 ( ప్రభాతవార్త):



బద్వేలు ఆర్బన్ సీఐగా వి.రామక్రిష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సర్కిల్ పరిధిలో అసాంఘిక, అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపడంతోపాటు శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామన్నారు. సర్కిల్ పరిధిలో సిబ్బంది సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ధర్నా

కలసపాడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కలసపాడు ఏఐటియుసి, సిఐటియు ధర్నా కార్యక్రమం గురువారం ఎమ్మార్వో ఆఫీస్ నందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్, సిపిఎం అన్వేషలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల దుర్మార్గమైన చట్టాలను తీసుకొచ్చి బ్రిటిష్ కాలంలోనే కార్మిక నాయకులు అనేక పోరాటాలు చేసి, ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా నాలుగు లేబర్ కోడలుగా మార్చడం అత్యంత దుర్మార్గమని ధ్వజమెత్తారు. సంక్షేమ బోర్డులు ఆటో అమాలి వంటి అసంఘటిత రంగ కార్మికుల కోసం తక్షణమే సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత పెన్షన్, సౌకర్యం కల్పించాలని స్కీం, వర్కర్ల భద్రత, ఆశ, అంగన్వాడి మిడ్ డే మిల్స్, వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి టెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలన్నీ కూడా వీరికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, నరసయ్య, ఓబులేసు, సుదర్శన్, హుస్సేన్ పేరా, మరియమ్మ, చిన్నప్ప, దొరబాబు, అత్యధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## టమాటా మండీల్లో 15 కేజీలక్రేట్లే అమలు చేయాలి

కురబలకోట ఫిబ్రవరి 12 . ప్రభాతవార్త.



కురబలకోట మండలం అంగళ్ళులోని టమోటా మండీల్లో 15 కేజీల క్రేట్లే అమలు చేయాలనీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఏడి, బి కొత్తకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్సన ఇంచార్జ్ త్యాగరాజు అన్నారు. గురువారం కురబలకోట మండలం అంగళ్ళులోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో టమాటా మండి యజమానులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని జిల్లాలోని పలు టమేటా మార్కెట్లలో ఇదివరకే 15 కేజీల చిన్న టమాటా క్రేట్లు లను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు నష్టము కలగకుండా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈఏడాది మార్చి ఒకటి నుంచి మండీలలో దీన్ని అమలు చేసేందుకు యజమానులు సిద్ధం కావాలన్నారు. జాక్పాట్ అమలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. చిన్న క్రిట్ లతోసులభముగా కూలీలు రైతులు తేలికగా మోయగలరన్నారు. ఈ కార్యక్రమంలో బి కొత్తకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వి మహేంద్ర మోహన్ రెడ్డి, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జగదీష్ అఖిలేష్ అఖిలేష్ లు, అంగల్లు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్ రెడ్డి, బండి యజమానులు చంద్రమోహన్ రెడ్డి ,సాయి పీర్, శ్రీనివాసులురెడ్డి, రైతులు అమరనాథరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా 1 వ పట్టణ అధ్యక్షులుగా చౌడయ్య

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



బీజేపీ ఓబీసీ మోర్చా ప్రొద్దుటూరు 1 వ పట్టణ అధ్యక్షులుగా తుపాకుల చౌడయ్యను నియమించినట్టు బిజెపి అర్బన్ 1 పట్టణాధ్యక్షులు వంకధార నరేంద్రరావు తెలిపారు. గురువారం ఈ విషయమై ఆయన చౌడయ్యకు నియామక పత్రం అందజేశారు. భారతీయ జనతా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీకి మోర్చా కమిటీలే బలం అనే నినాదంతో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు అన్ని మోర్చా కమిటీలు పూర్తి చేయాలని రాష్ట్ర పార్టీ ఆదేశించిన నేపథ్యంలో గురువారం నరేంద్ర, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటరాముడు ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా 1 వ పట్టణ అధ్యక్షులుగా తుపాకుల చౌదయ్యని ఈరోజు నియమించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ముత్యాల శ్రీశ్రీ కార్యదర్శ హరికృష్ణ,మోహన్ కృష్ణ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వరరావు, దొమ్మర శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు రాము, పుల్లయ్య మరియు బీజేపీ నాయకులు గుద్దేటి నాగిరెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువారం పూజలందుకొన్న షిర్డీసాయిబాబా

చౌడేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో స్వామికి గురువారం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు పృద్వీనవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే షిర్డీసాయిబాబాకు పలు రకాల పుష్పాలు, వివిధ పానీయాలతో సాంప్రదాయబద్దంగా అభిషేకం అనంతరం అలంకరణ గావించారు. కాగడా హారతితో ఆలయం బాబా నామస్మరణతో మార్మోగింది. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు, ఉభయదారులచే పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి

సిద్దవటం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



రాజంపేట నియోజకవర్గ సిద్దవటం మండలం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. సిద్దవటం మండలంలో ఉన్న 18 పంచాయతీ టిడిపి నాయకులు, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా మరియు పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఎవరి గ్రామంలో వాళ్లు నాయకత్వం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు జవహర్ భాష మల్లు సంజీవరెడ్డి మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు నాగ మునిరెడ్డి సిద్ధవటం సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశదనాయుడు సిద్ధవటం మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని రాజానాయుడు మాజీ తెలుగుదేశం అధ్యక్షుడు మామిడి సుబ్బారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బాల్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధులు భవనాసి ఓబులయ్య వెంకటేశ్వర్లు తుర్ర ప్రతాప్ పార్ల రాంప్రసాద్ ప్రధాన కార్యదర్శి వీరమాల రామచంద్ర సుబ్బరాయుడు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాత సహకారంతో స్టడీమెటీరియల్ పంపిణీ

చౌడేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



పాఠశాలలో చదువుకొన్న పూర్వపు విద్యార్థి భోగి సుబ్రమణ్యం సహకారంతో ఎస్టీయు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్(పోటీ పరీక్షలకు)ను పంపిణీ చేసారు. రాష్ట్రంలోని నిష్ణాతులచే విద్యార్థులకు అవసరమయ్యే రీతిలో తయారు చేయబడిన మెటీరిలియన్ అందించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో టెన్త్ విద్యార్థులు పరీక్షల్లో చక్కగా రాణించే విధంగా వుంటుందని ఈ సందర్భంగా వారన్నారు. ఇందు కోసం ఆర్థిక సాయమందించిన భోగి సుబ్రమణ్యంను సత్కరించారు. ఎస్టీయు జిల్లా నాయకుడు లింగమూర్తి యాదవ్, ఉపాధ్యక్షుడు మోమన్, రాష్ట్ర కౌన్సిలర్ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆవులపబ్బం తెచ్చిన సంక్రాంతి శోభ

పరికిదొన(చౌడేపల్లి), ఫిబ్రవరి 12 ప్రభాతవార్త


చాందినీ బండ్లలో ఊరేగుతున్న కాటమరాజు

మండల కేంద్రానికి పడమరువున్న పంచాయతీ గ్రామాల్లో గురువారం జరిగిన ఆవులపబ్బం సంక్రాంతిని తలపించింది. సంక్రాంతి పండుగకు మండలంలోని 12గ్రామాల ప్రజలు దూరంగా వుంటారు. పరికిదొన, ఆమినిగుంట, గడ్డంవారిపల్లి పంచాయతీలకు చెందిన 12గ్రామాల్లో ఆవులపబ్బం పండుగ వాతావరణం తెచ్చింది. రైతులచే తయారు చేయబడ్డ చాందినీ బండ్లు చూపరులను ఆకట్టుకొన్నాయి. ఆయా గ్రామాలకు రైతులు పశువులను పరికిదొన వద్దగల కాటమరాజు ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించారు. మహిళలు రాత్రంతా పిండిదీపాలతో గ్రామదేవతలను ఆరాధించారు. పల్లెను విడచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ ఆవులపబ్బానికి రావడంతో ఆయా ఆగ్రామాల్లో సందడి నెలకొనింది.

## నల్ల లేబర్ కోడును రద్దు చేయాలి

పోరుమామిళ్ల రూరల్, పిబ్రవరి 12 ప్రభాతవార్త:




దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలోని పంచాయతీ ఆఫీస్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ నల్ల లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని అదేవిధంగా ఉపాధి హామీ చట్టాన్ని పదిలంగా ఉంచాలంటూ డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనాలు కల్పించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. భారతదేశంలో నల్ల లేబర్ కోడ్ చట్టాలను తీసుకొని వచ్చినటువంటి దుర్మార్గమైన బిజెపి ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలని వారు అన్నారు. బ్రిటిష్ కాలం నాటి 29 చట్టాలను నాలుగు నల్లకోడు చట్టాలుగా తీసుకువచ్చినటువంటి ఈ ప్రభుత్వం కార్మికుల పైన ఉక్కు పాదం మోపడం దుర్మార్గమన్నారు. వీటన్నిటిని రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి..

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించి కార్మిక హక్కులను కాపాడుకుందాం అని సిఐటియు మండల కన్వీనర్ గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బ్రహ్మంగారిమఠంలో సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఐదు రోడ్ల కొలది వరకు ర్యాలీ నిర్వహించి కూడలిలో తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ఐ లీలా కృష్ణయాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ర్యాలీలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల ప్రభావతి అనురాధ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## హక్కులకై కదం తొక్కిన శ్రామికవర్గం

### పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీ

మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హక్కుల సాధన కోసం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. బెంగుళూరురోడ్డు, అనిసిబెంట్ సర్కిల్, మల్లికార్జున సర్కిల్, బెంగుళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండ్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను మరింతగా దోచుకునే విధంగా లేబర్‌కోడ్‌లు రూపొందించారని ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు, విత్తనాల సవరణ బిల్లును కూడా పార్లమెంటులో ఆమోదించడానికి ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి భరోసా లేకుండా పోయిందని లేబర్ కోడ్‌ల ద్వారా తనిఖీ వ్యవస్థను నిర్వీర్యం చేసి కార్మికులకు శిక్ష, యజమానులకు రక్ష అనే విధానాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి హరిశర్మ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రాజేశ్వరీ, ఏఐటియుసి నాయకులు క్రిష్ణమూర్తి, ఆశా కార్యకర్తల జిల్లా నాయకురాలు హారిక, రెడ్డమ్మ, రెడ్డప్పరెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రవికిరణ్, వేణుగోపాల్, రెడ్డిశేఖర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై చర్యలు తీసుకోండి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా గురువారం అసెంబ్లీలో మాట్లాడారు. మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లును విస్తరించాలని, గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లే నిధులు దుర్వినియోగం అయ్యాయన్నారు. వక్ఫ్‌ఆస్తులకు చెందిన సభ్యులు అక్రమంగా కూల్చివేయడంతో పలువురు నిరుపేదలు ఇబ్బందులకు గరయ్యారన్నారు. అదే విధంగా వక్ఫ్‌నిదులను రూ.3కోట్లు వరకు దుర్వినియోగం చేశారని ఇందులో అధికారుల పాత్ర కూడా ఉందని ప్రభుత్వం దీనిపై విచారణ చేపట్టాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో పలు అవినీతి కార్యక్రమాలు చోటు చేసుకొన్నాయన్నారు. జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం, రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలని కోరారు. మదనపల్లె జిల్లా కేంద్రం కావడం పట్ల ప్రజల ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మదనపల్లె నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం డైరెక్టర్

మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



అమరావతిలో అసెంబ్లీ సమావేశం అనంతరం గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ద్వారా విశ్వబ్రాహ్మణ అభివృద్ది సంఘం డైరెక్టర్ రామక్రిష్ణాచారి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు విశ్వబ్రాహ్మణ సంఘం సమస్యలను విన్నవించారు. అదే విధంగా ఎమ్మెల్యే మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి గురించి నిధులు మంజూరుకు విన్నవించడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో టిడిపి బలోపేతానికి శాయశక్తులా కృషి చేయాలని సిఎం వారికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంబకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## అమ్మచెరువు మొరవ దురాక్రమణలపై ఫిర్యాదు

మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :


ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మదనపల్లె సమీపంలోని నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరీ కళ్యాణ మండపం సర్కిల్ మిట్టి కాలనీ ప్రాంత ప్రజలు అమ్మచెరువు మొరవ దురాక్రమణపై జలవనరులశాఖ అదికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. అమ్మచెరువు నిండితే మొరవ వచ్చే ప్రాంతంలోని సర్వేనెంబర్ 221లో కొందరు నకిలీ దస్తావేస్తులు సృష్టించి ఆక్రమించుకొని నివాసగృహాలు కదుతున్నారని ఫిర్యాదు చేశారు. మరికొంతమంది వంకపరంబోకు స్థలంలో తాత్కాలిక షెడ్లు వేసి వాణిజ్య దుకాణాలు నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల అమ్మచెరువు నిండితే నీళ్ళన్ని నివాస గృహాల్లోకి వచ్చి ఆస్థి నష్టం సంబవించడం జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేశారు. అమ్మచెరువు పొరంబోకు స్థలం సర్వే చేయించి అక్రమాలు తొలగించాల్సిందిగా వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌కు సన్మానం

మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :


ఈడితో యూనియన్ నాయకులు

ఆర్టీసి కడప ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎస్ఎస్‌టి. రాఘవరావును నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ కడప జోన్ అధ్యక్షులు పి.వినోద్‌బాబు, కార్యదర్శి చెన్నారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా 1/19 సర్కులర్‌ను అమలు పరచాలని, కర్నూల్, కడప జిల్లాల్లో అమలు కాని విషయాన్ని చర్చించడం జరిగిందన్నారు. ఆర్టీసిలో పదోన్నతులు, గ్యారేజీ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు విషయం, ఉద్యోగ సమస్యలపై ఈడి దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వి.రమణ, వివిదజిల్లాల కార్యదర్శులు ఎస్.శ్రీ రామనాయక్, షబ్బీర్, ఎస్ఎం.రాజు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో దివ్యాంగులకు ఉచిత వైద్యసేవలు

మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల దివ్యాంగులకు బెంగుళూరు బాప్టిస్ట్ ఆసుపత్రినందు విధులు నిర్వహిస్తున్న ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్యామ్ ఉచిత వైద్యసేవలు నిర్వహించారు. మదనపల్లె ఎంఎల్ఎల్ ఆసుపత్రి నందు గురువారం ఉచిత వైద్యశిబిరంలో వెలుగు దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా వైద్యశిబిరం నందు చెవి, ముక్కు, గొంతు, ఆర్థోపెడిక్ సర్జన్, జనరల్ ఫిజిషియన్ వైద్యులు దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్ శ్యామ్‌కు వెలుగు కన్వీనర్ బాగ్యలక్ష్మి అభినందనలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటి తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో ఢీకొని ఆర్మీ ఉద్యోగికి గాయాలు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.

బొలెరో ఢీకొని ఆర్మీ ఉద్యోగి గాయపడిన సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది. ముదివేడు పోలీసులు కథనం మేరకు కురబలకోట మండలంలోని గౌడసానిపల్లికి చెందిన గంగులప్ప కుమారుడు కిరణ్ కుమార్(27) ఆర్మీలో పనిచేస్తున్నాడు. అతను ఇటీవల గౌడసానపల్లికి వచ్చాడు. స్వంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో మదనపల్లికి వస్తుండగా మార్గ మధ్యంలోని కురబలకోట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే, బొలెరో వాహణం వేగంగా వచ్చి ఢీకొంది. బాధితున్ని స్థానికులు గమనించి హుటాహుటిన మదనపల్లె జిల్లా అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల మంజూరైందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం ఈ విషయమై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దాదాపు 70 కోట్ల రూపాయలతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కళాశాల నిర్మాణం కొరకు త్వరలో భూసేకరణ జరిపి కళాశాల నిర్మాణం మొదలుపెట్టనున్నట్లు వివరించారు.

## పెద్దూరు రోడ్డులో డ్రైనేజీ మరమ్మతు పనులు

గాలివీడు, ఫిబ్రవరి 12(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పెద్దూరు రోడ్డులో డ్రైనేజీ లీకేజీ సమస్య కారణంగా మురుగునీరు రోడ్డుపైకి ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న విషయంపై స్పందించిన సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించారు. గురువారం జేసీబీ యంత్రం సాయంతో డ్రైనేజీ కాల్వలో పేరుకు పోయిన చెత్త, మట్టి వ్యర్థాలను తొలగించి పూర్తి స్థాయిలో శుభ్రపరిచారు. లీకేజీ చోట్ల మరమ్మతులు చేపట్టి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. పారిశుధ్య పనులు చేపట్టడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించింది. సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకున్న ప్రజాప్రతినిధుల తీరుపై స్థానిక ముస్లిం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి చర్యలు కొనసాగించాలని వారు కోరుతున్నారు.

## గాయపడిన యువకుడు మృతి

రామసముద్రం ఫిబ్రవరి 12ప్రభాతవార్త

రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లికి చెందిన ఆర్. వెంకటేష్(26) బెంగళూరులో ఉద్యోగ బాధ్యతలు ముగించుకొని మంగళవారం స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా రామసముద్రం–ములబాగల్ రోడ్డులో గుకుంట వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్లను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న అతని కుటుంబసభ్యులు వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకెళ్ళారు. చికిత్స పొందుతూ వెంకటేష్ గురువారం కన్నుమూశాడని కుటుంబసభ్యులు తెలిపారు. వెంకటేష్ ఆకస్మిక మరణం పట్ల గ్రామంలో విషాదం నెలకొంది.

## జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఈ నెల 18,19 తేదీల్లో జరగబోవు గంగమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని దేవాలయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ ఆదేశించారు. గురువారం గంగమ్మ జాతరలోని ఏర్పాట్లను ఆయన పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. జాతరలో మూడు రోజులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకమైన స్నానవాటికలు మరుగుదొడ్లు స్త్రీలకు ప్రత్యేక మరుగుదొడ్లు త్రాగునీరు సమస్య విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చూడాలన్నారు. అంతే కాకుండా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బృందాలతో జాతర ప్రశాంతంగా జరిగేటట్లు చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు మజ్జిగ క్యూలైన్ శానిటేషన్ విఐపి ఉచిత దర్శనాలు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, దేవస్థానం సిబ్బంది లోకేష్ రాయల్ , అర్చకులు ఆదిమూలం వంశీయులు, బోసు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంతను సద్వినియోగం చేసుకోండి

యర్రగుంట్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

యర్రగుంట్ల నూతనంగా ఈనెల 14 నుండి (రానున్న శనివారం) జీవాలు, పశువుల సంతను ప్రారంబిస్తున్నట్లు ఎన్డీఏ కూటమి మండల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు గురువారం ఆయన టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కడప రోడ్డులో గల మార్కెట్ యార్డ్ నందు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతి శనివారం జీవాల సంత కొనసాగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి. నరసింహారెడ్డి. మేకల రాజశేఖర్ రెడ్డి సుంకర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి సంపద కేంద్రాన్ని పరిశీలించిన తులసి రెడ్డి

వేంపల్లి:ఫిబ్రవరి12(ప్రభాత వార్త)



వేంపల్లిలో పాపాగ్ని నదీ తీరాన నిర్మించిన సంపద కేంద్రాన్ని గురువారం రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. సంపద కేంద్రంలో పనిచేయుచున్న క్లాప్ మిత్రులు, హరిత రాయబారులు తమ సమస్యలను తులసి రెడ్డికి విన్నవించుకున్నారు. తమకు నెలకు 6000 రూపాయలు ఇస్తారని, అది ఏమాత్రం చాలదని, జీతం పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని చెప్పారు. సంపద కేంద్రం ప్రాంగణాన్ని చాలా పరిశుభ్రంగా ఉంచినందుకు సిబ్బందిని తులసి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజి ఎంపీటిసీను పరామర్శ

వేంపల్లి: ఫిబ్రవరి12 ప్రభాతవార్త

వేంపల్లి పంచాయతీ పరిది లో ని మాజి ఎంపీటీసీ జీవీ రమణ ను గురువారం మ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి మాజి సర్పంచ్ ఉమాదేవి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదం లో మాజి ఎంపీటీసీ జీవీ రమణ కు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మాజి సర్పంచ్ ఉమాదేవి ఆయనను పరామర్శించి తగు ఆరోగ్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులుమాజి దేవస్థానం చైర్మన్ జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర బాలికల కళాశాల విడ్కోలు సమావేశం

వేంపల్లె:ఫిబ్రవరి12(ప్రభాత వార్త)




స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల విడ్కోలు సమావేశాన్ని కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయ భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ విడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు చేస్తోందని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి, విజయాలను సొంతం చేసుకోవాలన్నారు. విద్యార్థినిల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, సిడిపిఓ వి.సునీత, బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పి.సుష్మా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో మున్సిపాలిటీ,

మైదుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ ఆదేశాలతో మున్సిపాలిటీలో పలు వార్డులలో అభివృద్ధిలో భాగంగా బద్వేల్ రోడ్డు 22వ వార్డులోని జోసఫ్ పేట నందు సిసి రోడ్లు నిర్మించుటకు బుధవారం పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ఆశీర్వాదం, శీలం భాస్కర్, సాయి టైలర్, బాలయ్య, ఓబులేసు, మరియు జోసఫ్ పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**పీలేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎవరూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పీలేరు సిఐ పి. యుగంధర్ తెలిపారు. పీలేరు మండలం, తలుపుల పంచాయితీ, అడవిపల్లి సమీపంలోని శ్రీ గుండాల మల్లేశ్వర స్వామి ఆలయ పరిసరాలను సిఐ పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ విలేకరుల తో మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ గుండాల మల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు దైవ దర్శనానికి వచ్చినప్పుడు క్యూ పద్ధతిని పాటించాలని, భక్తులు స్వామి వారి దర్శనం అవకాశం భక్తులందరికీ దర్శనం కల్పించాలని అన్నారు. గుడికి ఎడమవైపున ఉన్న ఏరులో స్నానమాచరించేటప్పుడు పైనుండి నీటిలోకి దూకడం చేయరాదని చెప్పారు. ఏటిలో నీరు చాలా లోతుగా ఉన్నందున భక్తులు తమ వెంట వచ్చిన చిన్నపిల్లలను ఒంటరిగా వదలకుండా తవ వెంట పెట్టుకుని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. భక్తులు తమ వాహనాలను పోలీసుల సూచనల మేరకు పార్కింగ్ ప్రదేశంలో నిలుపుకోవాలని తెలిపారు. ఆకతాయిలు అమ్మాయిలను, మహిళలను వేధించడం వంటి చర్యలకు పాల్పడితే గట్టి చర్యలు ఉంటాయన్నారు. అలా ఎవరైనా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం అంది ఇవ్వాలని తెలియజేశారు. గుడి పరిసర ప్రాంతాల్లో మద్యం సేవించడం, జూదం ఆడడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దర్శనం కోసం వచ్చిన భక్తులు వారు ధరించిన ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. దైవదర్శనానికి వచ్చే, వెళ్లే భక్తులు వారి వాహనాలను నెమ్మదిగా నడుపుతూ ప్రయాణం చేయాలని అన్నారు. ఎవరు ఎలాంటి సమస్యల్లో ఉన్నా వెంటనే తమకు ఫోన్ చేసి సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని తెలియజేశారు. సీఐ సెల్ నెంబర్: 9440796744, ఎస్ఐ సెల్ నెంబర్: 9440796745.



గుండాల మల్లేశ్వర స్వామి ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న సిఐ యుగంధర్

# విద్యార్థులను కూలీలుగా మార్చిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**పీలేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

పట్టణంలోని ఉర్దూ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో పాఠశాల ఫర్నిచర్‌ను ట్రక్కుల్లో లోడ్ చేయించిన ఘటనపై ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ ఖండించారు. చదువుకోవాల్సిన చిన్నారులతో బెంచీలు, డెస్కులు మోసించడం పూర్తిగా బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. నేడు పీలేరు మండల విద్యాశాఖ అధికారి స్వయంగా కలిసి వినతిపత్రం సమర్పించి, బాధ్యులపై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# 44 కార్మిక చట్టాలు కొనసాగించాలి

**బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా 22 కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెకు పట్టణంలో స్పందన లభించింది. ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, వీఆర్ఏలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎన్జీవో సభ్యులు, పెన్షనర్లు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి. చంద్రశేఖర్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పి.వి. రమణ మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం 4 లేబర్ కోడ్స్‌గా మార్చడం కార్పొరేట్ శక్తులకు అనుకూలమని, ఇది కార్మికుల హక్కులకు విరుద్ధమని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం అధ్యక్షుడు పి. నరసింహారెడ్డి, కార్యదర్శి శివరామిరెడ్డి, ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం, కార్యదర్శి మల్లి రామకృష్ణయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కళావతి, ఏఐటీయూసీ నాయకులు బాలు, ఇమ్మానియేల్, నాగరాజు, లారీ యూనియన్ నాయకులు రవీంద్ర, రషీద్, కృష్ణ, టాటా సుమో యూనియన్ నాయకులు తంబి, నాసర్, మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# మానవతావాది దీన్ దయాల్ ఉపాధ్యాయ..

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని సమర్పణ దివాస్‌గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు గజ్జల వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం సి కె. దిన్నెలో దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మంజుల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల రామకృష్ణారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రసాద్, గాలి గణేష్, ప్రశాంత్, మహేష్, బాలకృష్ణ, రమణారెడ్డి పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదం గడ్డివాము దగ్ధం

**పుంగనూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

మండలంలోని చిలకవారిపల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. అగ్నిప్రమాద వార్త వచ్చింది వెంటనే సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సంఘటన స్థలము చేరుకొని యజమాని రమణప్పకు సంబంధించిన గడ్డివామును సెల్ఫ్ ట్యాంక్ సహాయంతో మంటలను అదుపు చేసివరిగడ్డి వాము మంటలు అధికంగా ఉన్నందున అదనముగా నీరు తెచ్చి మంటలను పూర్తిగా వేశారు ప్రమాదంలో నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు.



# కడప వాసులకు సురక్షితమైన తాగునీరు..

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

నగర నివాసితులకు, వాణిజ్య అవసరాలకు సురక్షితమైన తాగునీటిని సక్రమంగా సరఫరా జరుగుతున్నట్లు కడప కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మణిగోపాల్‌రెడ్డి తెలిపారు. లింగంపల్లి నుంచి బండి కనమకు నీరు వచ్చి చేరాక నీటి శుద్ధి కోసం అందులో క్లోరిన్ కలిపి కడప నగరానికి సప్లై అవుతుందని చెప్పారు. గురువారం కడప నగరపాల సంస్థ లోని తన ఛాంబర్ లో మణి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 66 వేల కుళాయిలు (టాప్‌లు) ఉన్నాయి అన్నారు. నగర జనాభా 4.23 లక్షల మందికి 50.92 మిలియన్ లీటర్ పర్ డే (ఎం.ఎల్.డి) రోజు మార్చి రోజు నీరు సరఫరా అవుతున్నదని వెల్లడించారు. లింగంపల్లి హెడ్ వాటర్ వర్క్స్ ద్వారా 30.36 ఎం ఎల్ డి, వాటర్ గండి నుంచి 12 ఎం.ఎల్.డి, రామనపల్లి నుంచి 3 ఎం.ఎల్.డి అలాగే 241 లోకల్ పవర్ పంపుల నుంచి, బుగ్గలో ఉన్న 6 బోర్ల ద్వారా 5.56 ఎం ఎల్ డి నీటి నీరు అందుతుందన్నారు. ఎక్సెస్ వాటర్ టారిఫ్ వచ్చిన వారు ఇంజనీరింగ్ సెక్షన్ ఈ2 క్లర్క్‌ను సంప్రది పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.



# సర్వాంగ సుందరంగా స్వామివారి పుష్కరిణి

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో మహాశివరాత్రికి భక్తుల పుణ్య స్నానానికి స్వామివారి పుష్కరిణి సర్వాంగ సుందరంగా దేవాదాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. కొండకు వచ్చే వేలాది మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి ఈ స్నాన పుష్కరణిలో స్నానమాచరిస్తారు. మహిళలు సంతాన ప్రాప్తి కోసం ఈ పుష్కరిణిలో మునిగి తడి వస్త్రాలతో స్వామి వారి ముంగిట సాష్టాంగ నమస్కారం చేస్తే సంతానం కలుగుతుందని స్థానిక భక్తుల గట్టి నమ్మకం.

# వ్యూహాత్మకంగా హిందూ ఆలయాలపై దాడులు



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

గత వైసిపి పాలనలో వ్యూహాత్మకంగా హిందూ దేవాలయాలపై ప్రత్యక్ష దాడులు జరిగాయని, హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా తిరుపతి లడ్డు కల్తీ చేశారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక పట్టణ 2వ అధ్యక్ష కార్యాలయంలో నిర్వహించిన బిజెపి శ్రేణుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యూహాత్మకంగా గత వైసిపి ఐదేళ్ల పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి హిందూ దేవాలయాలపై వైసిపి చేసిన దాడులను ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రాష్ట్రంలో అరాచకాలు సృష్టించాలని కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడితే ప్రజలు వ్యతిరేకిస్తారని భావంతో ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చర్యలపై ఆయన దృష్టిలో పడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ నరేంద్రరావు స్టేట్ కౌన్సిల్ నెంబర్ గురు ప్రసాద్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రవిశంకర్ ప్రొద్దుటూరు మండల బిజెపి అధ్యక్షులు మురళి రాజుపాలెం మండల అధ్యక్షులు ముల్లా అస్మద్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**సోమల ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)**



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం తక్కువ ఖర్చుతో అందించడమే తమ లక్ష్మణ్ సురక్ష లైఫ్ కేర్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్ అన్నారు. కందూరు రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మనిషి శరీరంలో పోషక సామర్థ్యం పరీక్షలు నిర్వహించాలంటే 2000 వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని కానీ తాము కేవలం 20 రూపాయలకే బయోటెక్నాలజీ ఎనలైజర్ మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ తెలిపారు. అధిక సంఖ్యలో పేదలకు వైద్య చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎన్ వెంకటరమణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్, సపోర్టర్ మురళి వాలంటీర్లు భారతి కుమారి భాష తదితరులు పాల్గొన్నారు.

# మన్నూరు సిఐగా లింగప్ప బాధ్యతలు

**రాజంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



మనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎస్.లింగప్పను నియమిస్తూ డిఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రసాద్ బాబును అన్నమయ్య జిల్లా ఎర్రచందనం టాస్కు ఫోర్క్ విభాగానికి బదిలీ చేశారు. బద్వేల్‌లో పనిచేస్తున్న లింగప్పను ఇక్కడకు బదిలీసారు. ఈ మేరకు గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# నూతన రహదారి నిర్మాణానికి భూమి పూజ

**పోరుమామిళ్ల రూరల్, పిబ్రవరి 12 ప్రభాత వార్త:**



మండలంలోని తోకలపల్లె నుండి కాలువ కట్ట గ్రామం వరకు రూ.3.40 లక్షల వ్యయంతో 8 కిలోమీటర్ల ప్రధాన రహదారికి బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్లు అధ్వాన పరిస్థితిలో ఉన్న పాలకులు మాత్రం వాటిని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టిందన్నారు. తర్వాత నూతన రోడ్లకు శ్రీకారం చుట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేస్తుందన్నారు. సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నాడన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని క్రమవారీగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు హాజరయ్యారు.

# జాతీయ పురస్కారం అందుకున్న పిచ్చయ్య

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



కడప జిల్లా దళిత ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న బద్వేలుకు చెందిన దళిత నాయకుడు ముండ్లపాటి పిచ్చయ్యకు అల్లూరి సీతారామరాజు పేరుతో జాతీయ స్థాయి పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఘనంగా జరిగింది. రిపబ్లిక్ పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, ప్రముఖ సినీ నటి ఉప్పలపాటి సంధ్య, సినీ హీరో కొప్పిశెట్టి సంతి, మదర్ సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు తదితరులు పిచ్చయ్యకు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రబాబు, సినీ దర్శకుడు పోరకోటి బాలాజీ, మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుద్ధపాటి దాసు, నిర్మాతలు మూసా అలీ ఖాన్, జమాల్ బాషా తదితరులు, రాజకీయ నాయకులు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ వితరణ..

**సుండుపల్లె, పిబ్రవరి 12,ప్రభాతవార్త :**



విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు మహబూబ్ బాషా తను పనిచేసి రిటైర్డ్ అయిన పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీకే రాచపల్లి కు దాదాపు 12 వేలు విలువచేసే మైక్ సెట్‌ను మానవతా సుండుపల్లి సంస్థ ఆధ్వర్యంలో బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహబూబ్ బాషా సార్ లాగా సేవాగుణం అలవర్చుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత మహబూబ్ బాషా తో పాటు మానవతా డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి ,ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ ,ఇస్మాయిల్ ,ప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్

**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాసులు, సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ రోగ నిపుణులు శివలలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలు రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకోవాలని, గర్భధారణ సమయంలో అవసరమైన రక్తపరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ సుభాన్ ఆధ్వర్యంలో 36 మంది గర్భిణీలకు హిమోగ్లోబిన్, సికిల్ సెల్, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై స్క్రీనింగ్ చేపట్టారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని, ఆడ మగ సమానమని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకి ఆట వస్తువుల పంపిణీ

**తొండూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



మండలంలోని ఊడవగండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం "సుజలాన్‌రెనెమ్"సంస్థల వారు సంయుక్తంగా ఆట వస్తువులను పిల్లలకి పంపిణీ చేశారు. మాస్ ఎడ్యుకేషన్ అనంతపురం వారి సహకారంతో ఈ కార్యక్రమ విజయవంతం చేశారు. ఆయా సంస్థల ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఎదుగుదలతో పాటు శారీరక ఎదుగుదల ముఖ్యమని చరవాణి కి దూరంగా ఉంటూ చక్కగా ఆటలు ఆడితే మంచి ఆర్యోగ్య కలుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు ఆట వస్తువులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ సాయంతో బ్యాగు స్వాధీనం

**మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**



టెక్నాలజీ సాయంతో ఒక యువతి పోగొట్టుకున్న బ్యాగు కేవలం రెండు గంటలు లోనే స్వాధీనం చేసుకొని బాధితురాలికి అందజేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మదనపల్లి పట్టణం ఎగువ కురువంకకు చెందిన కవిత బెంగళూరు బస్టాండ్ వద్ద నిమ్మకాయలు కొనుగోలు చేయటానికి ద్విచక్ర వాహనంలో వెళ్లారు. నిమ్మకాయలు కొనుగోలు చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి వాహనానికి తగిలించి ఉన్న హ్యాండ్ బ్యాగ్‌లో దొంగలించి పరారయ్యాడు. బ్యాగు పోయిందని గమనించిన బాధితురాలు ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. అయితే, ఆ ఐఫోన్‌లో ఫైండ్ మై డివైస్ ఆప్షన్ ఆన్‌లో ఉండటంతో పోలీసులు దాని లొకేషన్ ఆధారంగా దొంగల కదలికలను గమనించారు. దాదాపు రెండు గంటల పాటు లొకేషన్‌ను ట్రేస్ చేస్తూ వారిని వెంబడించారు. బ్యాగును బోయకొండ సమీపంలో ఒక నిర్మానుష్య ప్రదేశంలో పడవేసి పారిపోయారు. ఓ మతిస్థిమితం లేని మహిళకు దొరికింది. లొకేషన్ ఆధారంగా అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆమె వద్ద ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. సకాలంలో స్పందించి సాంకేతికత సాయంతో తన ఫోన్‌ను రికవరీ చేసిన పోలీసులను పలువురు అభినందించారు.

# ప్రైవేట్ పాఠశాలూ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**



విద్యా హక్కు చట్టం ప్రకారం జిల్లాలోని ప్రతి ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాల తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ నున్నా అనూరాధ స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం వచ్చే విద్యాసంవత్సరానికి గాను 1వ తరగతిలో 25 శాతం సీట్లను నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ నెల 16వ తేదీ లోపు పాఠశాల విద్యా కమిషనర్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఉచిత ప్రవేశాల కోసం ఈ నెల 20వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయన్నారు. ప్రభుత్వం ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తోందని, యాజమాన్యాలు సహకరించాలని కోరారు. రిజిస్ట్రేషన్ సమయంలో పాఠశాల రికగ్నిషన్ సర్టిఫికేట్‌తో పాటు, ప్రస్తుత సంవత్సరం 1వ తరగతిలో ఉన్న విద్యార్థుల సంఖ్యను నమోదు చేయాలన్నారు. గత నాలుగు ఏళ్లలో ఆర్టి ఈ కింద చేరిన విద్యార్థుల వివరాలను కూడా పొందుపరచాలన్నారు. తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్ నాయక్, జిల్లా నోడల్ అధికారి కరుణాకర్, మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, వివిధ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

**మదనపల్లె క్రైమ్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**



సర్వోదయ మత్తు నివారణ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని జ్ఞానోదయ విద్యాసంస్థలు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాన్ని హాజరైన డిడిఏసి ప్రెసిడెంట్ ఆదినారాయణ మాట్లాడుతూ ఒకసారి మత్తుకు బానిస అయితే వాటి నుంచి దూరం కావటం కష్టమవుతుందన్నారు. విద్యార్థులు మత్తుకు బానిసైతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోతుందన్నారు. ఇప్పటికే ఎవరైనా మత్తుకు బానిసరి ఉంటే వారికి తమ కేంద్రంలో ఉచిత కౌన్సిలింగ్, వైద్య సేవలు కల్పించబడతాయన్నారు. కార్యక్రమంలో డిడిఏసి సూపర్వైజర్ రోషన్, కోఆర్డినేటర్ వీరాంజులు, మేనేజర్ రెడ్డి కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రైతు మృతి

## నెలరోజుల పాటు మృత్యువుతో పోరాడి ఓడిన మస్తాన్ వల్లి

**మదనపల్లె క్రైమ్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి పరిస్థితి విషమించి బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. నెల రోజులుగా ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడిన బాధితుడు చివరకు ప్రాణాలు వదలడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మొలకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన మస్తాన్ వల్లి (51) వృత్తిరీత్యా రైతు. గత నెల 4వ తేదీన ఆయన తన ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పని నిమిత్తం మదనపల్లికి బయలుదేరాడు. మార్గమధ్యలో కురబలకోట మండలం చెన్నామర్రి మిట్ట వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఆయనను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో, పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్న మస్తాన్ వల్లి, బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య అమ్మాజీ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహానికి మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో శవపరీక్షలు నిర్వహించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం



**పీలేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

పీలేరులో కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, రైతు, విద్యార్థి సంఘాల పిలుపు అందుకని గురువారం కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. సిఐటియు, ఎఐటియుసి, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కార్మిక నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దనాసి వెంకటరామయ్య, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కవిత, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాలాజీ, సురేష్ ,స్కూల్ ఆయాల సంఘం నాయకులు యశోద, సిఐటియు, ఎఐటియుసి నాయకులు బివి రమణ, రమణమ్మ, ఏవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్కు అంతరాయం.

**తొండూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

గ్రామంలో 13వ తేదీ, శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 15:00గంటల వరకు 11కెవి తొండూరు టౌన్ ఫీడర్ మరియు 11కెవి ఇనగలూరు ఏజీఎల్ లైన్ షి షిఫ్టింగ్ కారణంగా 33/11రేజు తొండూరు సబ్‌స్టేషన్, పరిధిలోని తొండూరు గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు రైతులందరూ సహకరించవలసినదిగా ఏఈ వి.బాలసంజీవులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# చలో విజయవాడని విజయవంతం చేయండి

**పీలేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



సమావేశానికి హాజరైన యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయ సమస్యలు పి.ఆర్.సి, ఐఆర్, డిఏల సాధన కోసం ఫిబ్రవరి 17న యుటిఎఫ్ చేపట్టనున్న రణభేరి 2.0 చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి. చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం యుటిఎఫ్ పీలేరు డివిజన్ కార్యాలయంలో రణభేరి 2.0 కార్యక్రమం సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి టి. .హేమలత, ఆర్థిక కార్యదర్శి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 17న రణభేరి 2.0 ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, జిల్లా మహిళా కన్వీనర్ శిరీష, జిల్లా ఆడిట్ మెంబర్ అఫ్రోజ్ ఆలీ, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, కె.వి.పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరమణా రెడ్డి, ఉదయ కిరణ్, ,కలకడ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ బాషా, రిటైర్డ్ హెడ్మాస్టర్ చెంగల్ రాయుడు, ఉపాధ్యాయులు వెంకటరమణ, పీరయ్య, ప్రభాకర, పి. విజయకుమార్, కె. విజయ్ కుమార్, ఆదినారాయణ, ఈశ్వరప్రసాద్, రఫీ, నాగభూషణం, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్స కోసం...

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



క్యాన్సర్ చికిత్స కోసం ఎం.ఆర్. లినాక్ రేడియేషన్ థెరపీ యంత్రంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు యశోదా హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్టు, క్లినికల్ డైరెక్టర్ డా. ఎం. సునీత వెల్లడించారు. గురువారం కడప నగరంలో హరిప్రియ కాన్ఫరెన్స్ హాల్ నందు విలేకరుల సమావేశంలో డా.సునీత మాట్లాడారు. ఎం.ఆర్. లినాక్ రేడియేషన్ పరికరంలో ఎం.ఆర్.ఐ స్కాన్, లీనియర్ యాక్సిలేటర్ అనే రెండు సాంకేతిక పరిజ్ఞానాలు ఒకే యంత్రంలో పనిచేస్తాయని రేడియేషన్ కేవలం ట్యూమర్ ఉన్న ప్రాంతానికే ఇవ్వబడుతుందని, ఆరోగ్యకరమైన అవయవాలపై ఎటువంటి ప్రభావం ఉండదని, దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ప్రోస్టేట్, రెక్టల్, యుటరస్, సర్విక్స్, బ్లాడర్, లంగ్, ప్యాంక్రియాస్, బ్రెయిన్ ట్యూమర్లు వంటి వాటికి ఈ టెక్నాలజీ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో టీమ్ లీడర్ హరి కిరణ్ పాల్గొన్నారు.

# బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**తంబళ్లపల్లె. ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**



బాలికలు తమ భద్రత కోసం ఏర్పాటైన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో తంబళ్లపల్లె హైస్కూల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికలు టీనేజీ వయసులో ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు, వాటికి సంబంధించిన కేస్ స్టడీస్, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాల,బాలికలు ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, సెల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న మోసాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వల్ల పిల్లల జీవితాలకు కలిగే దుష్ప్రభావాల నివారణకు ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రత కోసం శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సహాయ నంబర్లు 1930, 112,1098, గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు బి ముని కుమార్ నాయక్, శశికళ, జీఎంఎస్ కె శివకుమారి, ఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది రాఘవ, హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలి

**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



కార్మిక వ్యతిరేకంగా ఉన్న 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కార్మిక సంఘాల నాయకులు అంగన్వాడి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసిల్దార్ క్రాంతి కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, రాష్ట్ర కార్మికవర్గం సమ్మెకు పిలుపుమేరకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు సమ్మెను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రుక్మిణి శైలజ శారద నాగమణి అంగన్వాడి వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్


ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు


ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎం.చేతన్ వాత్సవ్

**రాజంపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**
ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ మ్యాథ మ్యాటిక్స్ టీచర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది నవంబర్ లో నిర్వహించిన 52వ ఒలంపియాడ్ ప్రతిభ పరీక్షల్లో రాజంపేట రాజు హై స్కూల్ కు చెందిన ఐదవ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ తో పాటు మరో ఐదు ర్యాంక్ లు సాధించి విజయ దుందుభి మోగించారు. ఎం.చేతన్ వాత్సవ్ ప్రథమ ర్యాంక్ సాధించగా, సి.సాహిత్, జె.మోనిష్, బి.గురు గౌరవ నందన్ రాయల్, జీ.గురు హరిని ఏడవ ర్యాంక్ సాధించగా, టి.ఈషా రాయల్ ఎనిమిదవ ర్యాంక్ సాధించింది. ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయిలో టాలెంట్ టెస్ట్ లో ఆరు మంది విద్యార్థులు ర్యాంక్‌లు సాధించడం పట్ల రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, లోయర్ సెక్షన్ ఇంచార్జ్ ఎస్ఎండి హబీబ్, గణితం ఉపాధ్యాయిని జీ.సుప్రియ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు ర్యాంక్ లు సాధించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని సిఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎం వి.మోహన్ రెడ్డి తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు



**సోమల ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)**
దుర్గం కొండపై వెలసిన గార్గేయ ఆశ్రమంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు తాసిల్దార్ మధుసూదన్ తెలిపారు. ఆలయం వద్ద గురువారం వివిధ శాఖల అధికారులతో శివరాత్రి ఏర్పాట్లు గూర్చి అధికారులతో చర్చించారు. ఆర్టీసీ పుంగనూరు డిపో మేనేజర్ దినేష్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు సోమల నుంచి దుర్గం కొండకు ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు ను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. అటవీ ప్రాంతం కావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా తమ శాఖల ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అలాగే కొండ వద్ద తాత్కాలికంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పెద్దప్పరపల్లి పీహెచ్సీ వైద్యాధికారి బాలాజీ తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని పోలీసు అధికారులు తెలుపుతూ దీనికి భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి, అన్నమ్మ గారి పల్లి, పేటూరు పంచాయతీల్లోని భక్తులు ఎంపీటీసీ సర్వేశ్వరి, సర్పంచ్ కోదండ రాజు, ఆలయ అర్చకులు త్రివిక్రమ్, విఆర్ఓ పురుషోత్తం మండల బిజెపి అధ్యక్షుడు హేమగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైబోవహితంగా, సూర్యనారాయణ స్వామి కళ్యాణం

**సిద్ధవటం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**
ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సూర్య భగవాన్ స్వామి తొలి వార్షికోత్స వం సందర్భంగా ఛాయాదేవి, సంధ్యాదేవి సమేత సూర్యనారాయణ స్వామి కళ్యాణం వైబోవ హితంగా జరిగింది సిద్ధవటం మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం సూర్య భగవాన్ స్వామి తొలి వార్షికోత్స వం సందర్భంగా ఛాయాదేవి సంధ్యాదేవి సమేత సూర్యనారాయణ స్వామి ఉత్స వ విగ్రహాలకు కళ్యాణ నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చైతన్య శర్మ మాట్లాడుతూ సూర్య భగవాన్ స్వామి తొలి వార్షికోత్స వం సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం కంకణ ధార జిలకర బెల్లం మాంగల్య ధారణ, బ్రహ్మ ముళ్ళు వంటి పూజలు నిర్వహించి ఉత్స వమూర్తుల విగ్రహాలకు కళ్యాణం నిర్వహించామని వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త బాబు అన్నప్రసాదాలు వితరణ చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్, పాక సురేష్ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల కార్యక్రమం




**గోపవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**
మండలం బేతయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆర్థిక అక్షరాస్యత వారోత్స వాలు-2026" కార్యక్రమం ఈరోజు బ్యాంకు ప్రతినిధులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంకు మేనేజర్ నాగార్జున హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవైసీ, సికేవైసీ విధానాల ప్రాముఖ్యతను వివరించారు. ఖాతాదారులు తమ వివరాలను సకాలంలో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉంటాయని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత సలహాదారు ప్రసాద్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ మ్యూల్ ఖాతాల ప్రమాదాల గురించి, సైబర్ మోసాల నుండి ఎలా జాగ్రత్తపడాలనే విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే జనసురక్ష పథకాల ప్రయోజనాలను వివరించారు. ఈ సమావేశంలో బ్యాంకు ప్రతినిధులు, గ్రామ అభివృద్ధి సలహాదారులు నాగలక్ష్మి, ప్రసాద్ సిద్ధారెడ్డి, బిసి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొత్తం 51 మంది మహిళలు పాల్గొని ఆర్థిక విషయాలపై అవగాహన పొందారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చెద్దాం

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలం తవళం గ్రామంలో వెలసియున్న శ్రీ నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్స వాలను విజయవంతం చేయాలని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా శివాలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను తహశీల్దార్ తపస్విని గురువారం పరిశిలించారు. ఈ ఏర్పాట్లు వివిధశాఖలు పోలీస్, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ విద్యుత్, వైద్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ మెడికల్, ట్రాఫిక్, పార్కింగ్ బందబస్తు, శానిటేషన్, మంచినీటిసరఫఖా వంటి సౌకర్యాలు భక్తులకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తపస్విని, ఈఓ మంజుల, ఎంపిడిఓ పక్రుద్దిన్, ఎస్ఐ రామక్రిష్ణ, పంచాయితీ సెక్రటరీ మహమ్మద్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు,సర్పంచ్‌లు రెడ్డప్ప, మాజీ సర్పంచ్ రాజన్న రెడ్డిమోహన్, రెడ్డప్పరెడ్డి, ఆలయ పూజారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## ప్రభుత్వ నిధుల సద్వినియోగంలో జాప్యం వద్దు



**మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పారదర్శకత, వేగవంతమైన సేవల కోసం ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నమయ్య జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. లక్ష్మి నరసయ్య ఆదేశించారు. గురువారం జిల్లా కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఈఆఫీస్ అమలు, బడ్జెట్ వినియోగంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు ఇకపై అన్ని అధికారిక వ్యవహారాలు ఈఆఫీస్ ద్వారానే జరగాలని స్పష్టం చేశారు. ఫైళ్ల కదలిక, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల స్థితిగతులను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలన్నారు. నిర్దిష్ట గడువులోపు ఫైళ్లను పరిష్కరించాలని, సాకులు చెబితే అంగీకరించేది లేదన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను నిర్ణీత గడువులోగా పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాత, కొత్త బడ్జెట్ వివరాలను సమీకించి, మిగిలి ఉన్న నిధులను వెనక్కి వెళ్లకుండా ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయాలన్నారు. బడ్జెట్ వినియోగంపై ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, ఎక్కడైనా జాప్యం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందే సేవల్లో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డా. రమేష్ బాబు, డా. మధు సూదన్ రెడ్డి, డా. శ్రీధర్, డా. రామచంద్ర రెడ్డి, సూపరింటెండెంట్ దేవేంద్ర, ఎన్.హెచ్.ఎమ్. ఏ.ఓ ప్రసాద్, ఓబుల్ రెడ్డి, గంగయ్య గౌడ, ప్రభాకర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నందిపల్లెలో లేగదూడల ప్రదర్శన

**బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త. :**
పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం నందిపల్లి గ్రామంలో "లేగ దూడల ప్రదర్శన " కార్యక్రమం జిల్లా కార్యనిర్వాహక అధికారి డా.తిమ్మారెడ్డి వారి అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ ప్రదర్శన నందు 65 లేగదూడలును. రైతులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం నందు తిమ్మారెడ్డి మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడి పశువులు అని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "లింగ నిర్ధారిత వీర్యం" ద్వారా పెయ్య దూడలు పొంది అధిక ఆదాయం పొందవచ్చని, ఇది ప్రతి పశువైద్యశాల నందు అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. దూడలకు సరిపడు పాలు వదలాలని, సమయానికి నట్టల నివారణ మందులు త్రాపించాలని రైతులను కోరారు. బద్వేలు ఏరియా సహాయ సంచాలకులు డా. నాగభూషణం మాట్లాడుతూ పశువులలో, దూడలలో సమీకృత దాణా యొక్క ఆవశ్యకత, పచ్చి మేత వల్ల ఉపయోగాలు, ఉపాధి హామీ ద్వారా గడ్డి పెంపకంపై విశదీకరించారు. చిన్నకేశంపల్లి పశు వైద్యాధికారి డా.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ లేగ దూడల పెంపకం గురించి వివరించారు. ఈ ప్రదర్శన నందు మన్యం శివారెడ్డి దూడకు మొదటి బహుమతి, సానపురెడ్డి మనోహర రెడ్డి దూడకు ద్వితీయ బహుమతి, పంగా రామసుబ్బమ్మ దూడకు తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. ప్రదర్శనలో దూడలతో పాల్గొన్న ప్రతి రైతుకు బహుమతితో పాటు లివర్ టానిక్లు, మినరల్ బ్లాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఏ హెచ్ ఏ లు సుబ్బరాజు, ఉమామవేశ్వరరావు రామసుబ్బమ్మ, గంగాదేవి, గోపాలమిత్రలు వేణుగోపాల్, రమణ, మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



## ఉచితవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**సంబేపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మోటకట్ల శ్రీ వెంకట శివ సాయి దేవాలయం నందు నేడు శుక్రవారం ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పలవల అమర్నాథరెడ్డి తెలిపారు. మహిళల్లో సంక్రమించే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారకాన్సర్, నోటి క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు. పది రకాల క్యాన్సర్లలో నోటి కుహర క్యాన్సర్ ఒకటని లక్ష మందిలో పదిమంది పురుషులకు నలుగురు స్త్రీలకు ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు తెలిపారు. పొగాకు,గుట్కా,పాన్ మసాలా, జర్దా మొదలైనవి నమలడం వల్ల ధూమపానం వలన ఈ వ్యాధి సంక్రమిస్తుంది అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బర్డ్ ఫ్లూ వైరస్ పక్షులు,కోళ్ల నుండి వ్యాప్తి... ప్రజలు జాగ్రత్తలు వహించండి

**కురబలకోట,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
బర్డ్ ఫ్లూ వైరస్ పక్షులు,కోళ్ల నుండి వ్యాప్తి చెందుతుందని పారం కోళ్ల పెంపకం దారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కురబలకోట మండల వైద్యాధికారి చక్రపాణి అన్నారు. గురువారం కురబలకోట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యఆరోగ్య శాఖ నుండి టేలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కోళ్ల పరిశ్రమపై ఆధారపడ్డ వారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అయితే, భయం కంటే అప్రమత్తత ముఖ్యం అన్నారు. వైరస్ లక్షణాలు ఎలా ఉంటాయనేది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.బర్డ్ ఫ్లూ లేదా 'ఏవియన్ ఇన్ఫ్లుయెంజా' అనేది పక్షులకు సోకే వైరల్ ఇన్ఫెక్షన్ అని అన్నారు. ప్రధానంగా వలస పక్షుల ద్వారా స్థానిక కోళ్లకు, బాతులకు వ్యాపిస్తుందని అన్నారు. పక్షుల నుండే కాకుండా, వాటికి దగ్గరగా ఉండే మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉందని అన్నారు. అందుకే పౌల్ట్రీ ఫారాలు మరియు పక్షులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. వైరస్ సోకిన పక్షుల విసర్జితాలు, లాలాజలం మరియు కళ్ల నుండి వచ్చే ద్రవాల ద్వారా ఇది వ్యాపిస్తుందన్నారు. పౌల్ట్రీ రంగంలో పనిచేసే వారు తగిన రక్షణ కవచాలు (మాస్క్, గ్లౌజులు) లేకుండా పక్షులను తాకడం వల్ల ఈ వైరస్ మనుషులకు సోకుతుందన్నారు. గాలి ద్వారా కూడా వైరస్ వ్యాపించే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యం అన్నారు. ప్రజలు చాలామందికి చికెన్, గుడ్లు సాధారణంగా 70!!సి పైన ఉష్ణోగ్రత వద్ద మాంసాన్ని బాగా ఉడికిస్తే వైరస్ చనిపోతుందని అన్నారు. కాబట్టి సగం ఉడకిన మాంసం లేదా ఆమ్లెట్లు తినడం మానుకోవాలి. మాంసాన్ని ముట్టుకున్న తర్వాత చేతులను సోపుతో శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పక్షులకు ఆహారం వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోరారు. జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగయ్య ,సి.హెచ్.ఓ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


బర్డ్ ఫ్లూ వైరస్ పై తీసుకోవల్సిన జాగ్రత్తలపై చర్చింస్తున్న వైద్య సిబ్బంది

## బంగారు భవిష్యత్తుకు ఇంటర్ కీలకం




**చౌడేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఇంటర్ మీడియట్ విద్యే కీలకమని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలదాత, మాజీ సర్పంచు గాజుల పద్మావతమ్మ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాల వార్షికోత్స వం, ఇంటర్ ద్వితీయ సంవత్స రపు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విద్యతోపాటు క్రమశిక్షణ అవసరమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి పిల్లలకు విద్య ఆయుధమన్నారు. విద్యలో చక్కగా రాణించి కళాశాల, గ్రామం, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. దురవాట్లకు దూరంగా వుంటూ సమాజంలో విలువలతో కూడిన వ్యక్తిగా ముందుకు సాగాలన్నారు. అనంతరం సమాజంలో విద్యార్థుల మనుగడపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు గాజుల పద్మావతమ్మను దుశ్శాలువాలతో సత్కరించారు. విద్యార్థులచే ఏర్పాటు చేయబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా..



**సుండుపల్లె, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :**
మండల పరిధిలో ని పించా ప్రాజెక్ట్ సమీపంలో 11 వ తేది బుధవారం తెల్లవారు జామున ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని తిరుపతి టాస్క్ ఫోర్స్ సిబ్బంది కాపు కాసి పట్టుకోవడం జరిగింది.ఈ సంఘటనలో నలుగురు స్మగ్లర్లు అరెస్ట్ చేయడం జరిగిందని వారు తెలిపారు.వారిలో చిత్తూరు జిల్లా వారు ఇద్దరు, అంతర్ రాష్ట్ర స్మగ్లర్లు ఇద్దరు నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా తరలిస్తున్న 1.65 కోట్లు విలువైన 72 ఎర్రచందన దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ప్రధాన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. కేసు ఛేదించిన తిరుపతి టాస్క్ ఫోర్స్ సిబ్బందిని హెడ్ సుబ్బారాయుడు ఐపీఎస్ అభినందించారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన వీవోఏ యానిమేటర్స్


ఎంపీడీవోకు సమ్మెనోటీసు ఇస్తున్న వెలుగు వీవోఏ యానిమేటర్లు

**కలికిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భానుమూర్తిరావుకు కలికిరి మండలం వెలుగు వీఓఏ యానిమేటర్లు సమ్మె నోటీసును ఇచ్చారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో వీవోఏ యానిమేటర్లందరూ పాల్గొనాలని రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక చట్టాలను పటిష్ట పరిచి అమలు చేయాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అమ్మకాలు ఆపాలన్నారు. కనీస వేతనాలు చెల్లించాలన్నారు. 2 సంవత్స రాలు స్త్రీ నిధి ఇన్స్టిట్యూట్ బకాయిలు చెల్లించాలన్నారు. మొబైల్స్, సిమ్‌కార్డులు ఇచ్చి రీఛార్జి చేయించాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని వారు డిమాండ్లలో పేర్కొన్నారు. ఈ సమ్మె నోటీసులు వెలుగు ఏపీఎం దేవసేనకు అదే విధంగా డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్‌కు కలికిరి పోలీసులకు అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం వెలుగు వీవోఏ, యానిమేటర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎం.రాణి, సభ్యులు లలిత, ప్రశాంతి, జ్యోతి, సాదిక్ మునీసా, శ్రీప్రియ, సుభాషిని, రమాదేవి, పలువురు సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## కడప ఎయిర్పోర్ట్ నుంచి విమాన సేవల విస్తరణపై
## కేంద్ర మంత్రికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినతి



**రాయచోటి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
కడప ఎయిర్పోర్ట్ నుంచి విమాన సేవలను విస్తరించాలని కేంద్ర విమాన శాఖ మంత్రి కింజవరపు రామ్మోహన్ నాయుడుని మర్యాదపూర్వకంగా ఢిల్లీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిసి కడప నుంచి విమాన సర్వీసులు మెరుగుపరిచే విధంగా చూడాలని ఆయన పత్రికా పటంలో తెలియజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నాం అని ఆయన తెలియజేశారు. కడప విమానాశ్రయం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు విమానాల సేవలను పెంపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకుసాగుతున్న క్రమంలో, కడప విమానాశ్రయం ద్వారా కడప జిల్లాకు మెరుగైన విమాన కనెక్టివిటీ కల్పిస్తే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి, వ్యాపార, పర్యాటక రంగాల పురోగతికి దోహదపడుతుందని ఆయన కేంద్ర మంత్రికి వివరించి నట్లు తెలియజేశారు.

## జాతీయ వెయిట్ లిఫ్టింగ్ లో స్వర్ణ పథకం

**దువ్వూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని భీమునిపాడు గ్రామానికి చెందిన జీ.రవిశంకర్ కు జాతీయస్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్వర్ణ పథకం సాధించారు. వివరాలు ఇలా ఉన్నాయి... ఈ నెలలో ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్‌లో జరిగిన జాతీయ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాన్ని సాధించారు. రవిశంకర్ స్నార్ట్ విభాగంలో 140కేజీలు, క్లిక్ అండ్ జర్క్ విభాగంలో 182 కేజీల బరువు ఎత్తి జాతీయ స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. గతంలో రవిశంకర్ జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక పథకాలు సాధించారు. ఇతనికి ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అతని మండలంలోని పలువురు నాయకులు, ప్రజలు అభినందించారు.



## విద్యార్థులు ఆశయ సాధనతో ముందుకు వెళ్లాలి



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
విద్యార్థులు ఆశయ సాధనతో ముందుకు వెళ్లి సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఆశయం ముఖ్యమని దీంతో భవిష్యత్తు బాగుంటుందని ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు సాధించి సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ డాక్టర్ ఐపీఎస్ ఐఏఎస్ కోర్సులకు ముందుకు వెళ్లాలన్నారు కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని ఆయన సూచించారు. అలాగే చిన్న వయసులోనే బాల్య వివాహాలు చెడు నడవడికలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా పేదరికం గా ఉండి పై చదువులకు వెళ్లేవారు తమ వంతు ఆర్థిక సహాయం చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ నెల నుంచి జరగబోవు పబ్లిక్ పరీక్షల్లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శోభ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా శివునికి రుద్రాక్ష మాల వితరణ.

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ః**
మల్లయ్య కొండ మహాశివునికి కళాకారుల మండలి సంఘ సభ్యుడు చిటికి శివరాంరెడ్డి కాశీ విశ్వనాధుని రుద్రాక్ష మాలను మల్లయ్య కొండ మహాశివునికి వితరణగా అందజేశారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన పదివేల మందికి రుద్రాక్ష మాలలు వితరణ చేయనున్నట్లు చెప్పారు. స్వామివారికి రుద్రాక్ష మాల వితరణ చేసిన శివరాంరెడ్డిని ఆలయ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు మల్లికార్జున స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర, సహదేవ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**యర్రగుంట్ల ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిలంకూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సాయి చరిత రెడ్డి బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ సూపర్వైజర్ రవిశంకర్ రెడ్డి, హెల్త్ సెక్రటరీ గంగాభవాని, ఉపాధ్యాయులు సావిత్రి, డేవిడ్ రాజ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బడ్జెట్ సమావేశాలకు జగన్ గైర్హాజరు బాధాకరం

**పులివెందుల, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**
బడ్జెట్ సమావేశాలకు జగన్ గైర్హాజరు బాధాకరం అని కడప సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి అని నియోజక వర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. పట్టణంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో గురువారం నియోజకవర్గ ఇంచార్జీ బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల ప్రాంత ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కడప జిల్లా సమస్యలు, పులివెందుల నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో వినిపించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేకు ఉందని అన్నారు.వైసీపీ నేతలు 30 సంవత్స రాలు అధికారంలో ఉంటామని చెప్పుకుంటూ పలు పనులను అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేక పోయారని విమర్శించారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి పార్లమెంట్లో నాటుకోడి ధరలు ఎక్కువగా ఉన్నాయని ప్రస్తావించడం హాస్యాస్పద మని బీటెక్ రవి పేర్కొన్నారు. నాటు కోళ్లను ఎక్కువ శాతం రైతులే పెంచుతున్నారని, రైతులకు లాభాలు రావడం మంచిదేనని అన్నారు. లోక్‌సభలో ఇంతవరకు ఇలాంటి ప్రశ్న లేవనెత్తలేదని ఎంపికి సన్మానం చేయాలని అనుకోవడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. మూడుసార్లు ఎంపీగా గెలిచిన నాయకుడు ప్రాంతానికి పరిశ్రమలు, కంపెనీలు తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఒకవైపు ఎంపీ నాటు కోళ్ల గురించి మాట్లాడుతుంటే, మరోవైపు జగన్ మోహన్ రెడ్డి చేపలు, రొయ్యల గురించి మాట్లాడటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా ,తెలుగు యువత కార్యదర్శి విజయ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న బిటెక్ రవి